నేడు డయల్ యువర్ డీఎం

సైదాబాద్, డిసెంబర్ 27 : మిధాని ఆర్టీసీ డిపో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని శనివారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు మిధాని డిపో మేనేజర్ విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మిధాని ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులపై నేరుగా మేనేజర్ దృష్టికి తీసుకు రావచ్చునని, ప్రయాణికులు 9959226139 ఫోన్ నంబర్‌లో మేనేజర్‌తో మాట్లాడి సమస్యలను తెలియ జేయాలని ఆయన పేర్కొన్నారు.

రామాలయంలో సోలార్ ఏర్పాటుకు అనుమతి

ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తాకు పత్రాలను అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్ అరుంధతి

సైదాబాద్, డిసెంబర్ 27 : సైదాబాద్ ఎస్బీహెచ్-బీ కాలనీలోని శ్రీకోదండ రామాలయంలో రెండున్నర లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసే సోలార్ సిస్టం ఏర్పాటుకు సంబంధించిన అనుమతి పత్రాలను ఎస్బీఐ గడ్డిఅన్నారం శాఖ మేనేజర్ అరుంధతి, ఏజీఎం పద్మజ ఆలయ కమిటీ చైర్మన్ రావికంటి శ్రీనివాస్ గుప్తాకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ అరుంధతి మాట్లాడుతూ ఎస్బీఐ సీఎస్ఆర్ ఫండ్‌లో భాగంగా ఆలయంలో 5 కేవీ సోలార్ సిస్టం ప్లాంట్ ఏర్పాటు కోసం రెండున్నర లక్షల రూపాయలకు సంబంధించిన అనుమతి పత్రాలను అందజేశామని తెలిపారు. కోదండ రామాలయానికి గతంలో కూడా భక్తుల సౌకర్యార్థం తాగునీటి ఆర్వో వాటర్ ప్లాంట్‌కు లక్షల రూపాయల వితరణ ఇవ్వటం జరిగిందని, ఆలయానికి సహాయం చేస్తుండటం పై సంతోషం కల్గిస్తుందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ రావికంటి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ బ్యాంక్ అధికారులు ఆలయానికి తమ సహాయ సహకారాలను అందించటం పై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, బ్యాంక్ అధికారులు ఇలాగే తమ సహకారాన్ని, ప్రోత్సాహాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. ఆలయ కమిటీ ప్రతినిధులు లక్ష్మి, ప్రభు, కృష్ణమురళీ, సుబ్రహ్మణ్యం, సంజీవరెడ్డి, కృష్ణమూర్తిరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో వ్యక్తి మృతి

కాచిగూడ, డిసెంబర్ 27: రైల్వేస్టేషన్‌లో వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(55)జూకల్ రైల్వేస్టేషన్ ప్లాట్ ఫాం చివర్లో అనారోగ్యంగా ఉంటూ గురువారం రాత్రి మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై నషం రంగు చొక్క, నలుపు రంగు ప్యాంట్ ధరిం చి, ఎత్తు 5.4 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



బాధితులకు ఎల్వోసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ఆర్కేపురం, డిసెంబర్ 27 : సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబి తా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగ ర్‌కు చెందిన సంతోషి ఎముకల సంబంధింత వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులతో ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ నాయకులను సంప్రదించగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సీఎం సహాయనిధి కోసం దర ఖాస్తు చేయించారు. సీఎం సహాయనిధి ద్వారా రూ.1,25 లక్షల ఎల్వోసీ లెటర్‌ను సంబంధింత బాధితులకు శుక్ర వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, నాయకులు వెంకటేశ్, దీపు, శ్రీకాంత్, నవీన్, పాండు పాల్గొన్నారు.

జేబీ రాజుకు జనబాంధవ పురస్కారం ప్రదానం

రవీంద్రభారతి, డిసెంబర్ 27 తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ శ్రుతిలయ ఫౌండేషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్ ఆర్గనైజేషన్ అభినందనలతో అంబేద్కర్ వాది డా. జేబీ రాజు అమృ తోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జే గీతారెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి, పలువురు దళిత నేతలు విచ్చేసి డా.జేబీ రాజుకు జనబాంధవ పురస్కా రంతో జేబీ రాజు దంపతులను సత్క రించారు. ఈ సందర్భంగా గీతారెడ్డి మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతి కోసం జేబీ రాజు పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సభకు ముం దు శ్రుతిలయ ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి నవరస గాయని ఆమని బృందంచే సినీ సుస్వరాల కార్యక్రమాన్ని నిర్వహించి వీక్షకులను మంత్రముగ్దులను చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

హయత్‌నగర్, డిసెంబర్ 27: గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి నుంచి తుర్కయంజాల్ రోడ్డు మార్గం మధ్యలో రోడ్డు పక్కన మృతదేహం పడి ఉన్నదని శుక్రవారం సాయంత్రం 100 డయల్ రావడంతో హెడ్ కానిస్టేబుల్ రాజు, సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా సర్వే నెంబర్ 263 వ్యవ సాయ భూమి పక్కన మృతదేహం కలదు. మృతదేహాన్ని పరిశీలించగా వ్యవసాయ పొలానికి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ తీగ దగ్గర కింద పడి పోయి చనిపోయినట్లుగా ఉన్నాడు. మృతుడి వయసు సుమారు 60 ఏళ్లు, ఎత్తు 5.5 ఫీట్లు, చామనఛాయ రంగు కలిగి, తెలుపు రంగు చొక్కా, తెలుపు ఎరుపు రంగు గీతల టవల్ కలిగి ఉన్నాడు. మృతదే హాన్ని గుర్తించిన వ్యక్తులు హయత్‌నగర్ పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

స్కాలర్‌షిప్‌లను పెంచాలి

కాచిగూడ, డిసెంబర్ 27:ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను రూ.20 వేలకు పెం చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉ పాధ్యక్షు డు గుజ్జ స త్యం డి మాండ్ చేశా రు. శుక్రవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణతో కలిసి గుజ్జ సత్యం మాట్లాడారు.

భక్తిశ్రద్ధలతో జ్ఞాన యజ్ఞ మహోత్సవాలు

సలక్షణ ఘనపాటి స్వామీజీ అధ్యక్షతన చేపట్టిన చతుర్వేద సభలో పాల్గొన్న వేద పండితులు

మన్సూరాబాద్, డిసెంబర్ 27: వైదిక విజ్ఞాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్ పరిధి జనప్రియ ఎన్‌క్లేవ్ పార్కులో రుగ్వేద, యజుర్వేద, సామవేద హవన సహిత గజేం ద్రమోక్ష ప్రవచన పాంచాహ్నిక జ్ఞాన యజ్ఞ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. యజ్ఞ మహోత్సవాల్లో భాగంగా నాల్గో రోజు శుక్రవారం బ్రహ్మశ్రీ హరిసీతారామమూర్తి సలక్షణ ఘనపాటి స్వామీజీ అధ్యక్షతన చతు ర్వేద సభ, వేద స్వస్తి, వేదాశీర్వచనము, పండిత సన్మానం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చర ణల మధ్య నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. యజ్ఞ మహోత్సవాలకు భద్రాచల ఆస్థాన వేద పండితులు, ఉభయ వేదాంత విద్వాన్ గుది మెళ్ల మురళీ కృష్ణమాచార్యులు హాజరై ప్రవ చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

హయత్‌నగర్, డిసెంబర్ 27: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హయత్‌న గర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్‌నగర్ పరి ధిలోని విష్ణు నగర్ కాలనీలో సకినాల నరేశ్ కుమార్ (36), భార్య ప్రియాంక తల్లిదండ్రులతో కలిసి నివా సముంటున్నారు. పదేళ్ల క్రితం వివాహం కాగా కూతురు, కుమారుడు ఉన్నారు. ఉదయం 9.30 గంట లకు భార్య ప్రియాంక డ్యూటీకి వెళ్లేటప్పుడు నరేశ్ కుమార్ పక్కనే ఉన్న తన అమ్మ దుర్గమ్మ ఇంటికి వెళ్లాడు. 10.15 గంటలకు దుర్గమ్మ కోడలికి కాల్ చేసి నరేశ్ కుమార్ ఉరి వేసుకున్నాడని చెప్పగా వచ్చేసరికి వనస్థలిపురం గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. అతడిని పరీక్షించిన వైద్యులు మృతి చెందాడని నిర్ధా రించారు. నరేశ్ కొంతకాలంగా మెడికల్ ఫీల్డ్‌లో బిజి నెస్ చేసేవాడు. దానిలో ఇన్వెస్ట్ చేయడం కోసం అప్పుగా చాలా డబ్బులు తీసుకొచ్చాడు. ఆర్థిక ఇబ్బం దుల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన నరేశ్ కుమార్ ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. భార్య ప్రియాంక ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కార్యకర్తల మృతి పార్టీకి తీరని లోటు

కందుకూరు, డిసెంబర్ 27 : బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలి పారు. బీఆర్ఎస్ పార్టీలో చురుకుగా పని చేస్తున్న నాయకుల మృతి తీరని లోటని అన్నారు. మండల పరిధిలోని ఊట్లపల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త యాదగిరి, దాసర్లప ల్లిలో శంకరయ్య మృతి చెందడంతో సమా చారం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం ఉదయం ఆయా గ్రామాలకు వెళ్లి పార్థివ దేహాలపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిం చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీ నర్సింహారెడ్డి, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, పాలెమోని అశోక్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ బాలమణి అశోక్, జంబుల కరుణాకర్‌రెడ్డి, డైరెక్టర్ పొట్టి ఆనంద్, ఇరుపాక దామోదర్‌రెడ్డి ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న సీఐటీయూ మండల కార్యదర్శి బాల్‌రాజ్

కందుకూరు, డిసెంబర్ 27 : రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్య లను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బాల్‌రాజ్ కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిం దని విమర్శించారు. శుక్రవారం కార్మికులతో కలిసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిం చిన అనంతరం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వస్తే వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరి స్తానని చెప్పి సంవత్సరం గడుస్తున్న పట్టించు కోవడం లేదని విమర్శించారు. అధికారం లోకి వచ్చిన వెంటనే నెలకు రూ. 18వేలను చెల్లిస్తానని, రూ. 10 లక్షల బీమా వసతిని కల్పిస్తానని చెప్పి నేటికి అమలు చేయక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. సమ స్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీ కార్య క్రమం చేపడితే పోలీసుల చేత అరెస్టులు చేయించారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా రెండు రోజుల సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. అయిన ప్రభుత్వం దిగిరాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ భద్రత, రూ. 50లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు గుర్తింపు కార్డులు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, బాల్‌రాజ్ గౌడ్, నరసింహ, హరి క్రిష్ణ, శ్రీధర్, అనిల్, అంజయ్య, యాదయ్య, గణేశ్, శోభ, జయ్యమ్మ, కళమ్మ, యశోధ, పార్వతమ్మ, జంగయ్య, ఇందిరమ్మ, బావయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని మించిన ఆస్తి లేదు

పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్‌నగర్, డిసెంబర్ 27: ఆరోగ్యాన్ని మించిన ఆస్తి మరొకటి లేదని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హయత్‌నగర్ డివిజన్‌లోని బీడీఎల్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో వెల్‌నెస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్‌నెస్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కాలనీ వాసులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. నిత్యం ఆరోగ్యం పై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహిం చాలన్నారు. ప్రజలందరూ వైద్య పరీక్షలు చేయించుకొని మందులను తీసుకోవాలని తెలిపారు. కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ సన , బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారి బీడీఎల్ కాలనీ ప్రధాన కార్యదర్శి అచ్చి రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు

అంబర్‌పేట, డిసెంబర్ 27 : స్కిల్ ఇండియా ప్రోగ్రాం కింద రంజిత్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు(పీ డబ్ల్యూడీ ప్రత్యేక యువత)కు జాబ్‌ప్లేస్‌మెం ట్‌తో కూడిన ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సును అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ రంజి త్‌కార్ తెలిపారు. రీటేల్(కస్టమర్ కేర్ ఎగ్జి క్యూటివ్), ఐటీ-ఐటీఈఎస్, బీపీఓ-వా యిస్ అండ్ నాన్ వాయిస్ డొమె న్ కో ర్సులు, నాన్ డొమెన్, ఎం.ఎస్.ఆఫీస్, టైపింగ్ అండ్ సాఫ్ట్ స్కిల్స్‌లో రెండు నెలల కాలవ్యవధితో కూడిన శిక్షణ ఉం టుంద న్నారు. ఇంటర్ ఉత్తీర్ణులై, 18 నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు గలవారు అర్హు లని చెప్పారు. ఫొటో, ఆధార్‌కార్డు, ఇంటర్ మెమో, వైకల్యం ధ్రువీకరణ పత్రం(కనీసం 40 శాతం వైకల్యం ఉండాలి) అందజేయా లని పేర్కొన్నారు. జనవరి 3వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని వెల్లడించారు.

కార్పొరేషన్‌లో కమీషన్ల దందా

- ప్రతి పనికి పర్సెంటేజీల గొడవ
- అధికారుల మధ్య కొరవడిన సమన్వయం
- ఏ విభాగంలో ఎవరున్నారో తెలియని పరిస్థితి
- కమిషనర్‌కు తెలియకుండానే అభివృద్ధి పనులు
- అధికారుల మధ్యన అంతర్గత విభేదాలు

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

బడంగ్‌పేట, డిసెంబర్27: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న అధికారుల మధ్యన సమ న్వయం కొరవడినట్లు తెలుస్తోంది. కొంత కాలం నుంచి అధికారుల మధ్యన అంతర్గత విభేదాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఏ అధికారి ఏంపని చేస్తున్నారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొన్నది. ఇంజినీ రింగ్ విభాగంలో అధికారుల మధ్యన అంతర్గత విభే దాలు ఉన్నట్లు పలు సందర్భాలలో బహిర్గతమ య్యాయి. కొంత మంది అధికారులకు ఉన్న డివిజన్లను తగ్గించడం, కొంత మంది అధికారులకు సంతకం పవర్ తగ్గించడం వంటి సమస్యలతో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఓ అధికారిని అంతా తానై పనిచేయ డంతో మిగతా అధికారులలో అసంతృప్తి మొదలైం దని చర్చ జరుగుతుంది. మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల గురించి ఓ పెద్ద మనిషి ఆరా తీశారు. చేస్తున్న పనుల గురించి కమిష నర్‌ను అడగడంతో ఆమె నాకు తెలియదని సమా ధానం ఇచ్చారు. పక్కనే ఉన్న ఏఈలను అడుగగా వారు నీళ్లు నమిలారు. కమిషనర్‌కు తెలియకుండా అభివృద్ధి పనులు చేస్తున్నారా అంటు పెద్ద మనిషి అడి గారు. అసలు బడ్జెట్ ఎంత ఉంది పనులు ఎలా చేస్తు న్నారన్న ప్రశ్నలకు అధికారుల దగ్గర సమాధానం లేదు. బడ్జెట్ లేకుండానే అడ్డగోలుగా పనులు చేస్తున్నా రన్న ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ ఏ విభాగంలోను అధికారుల మధ్యన సయోద్య కుదరడం లేదు. వీరి మధ్యన పర్సెంటేజ్ గొడవలు జరుగుతున్నట్లు గుస గుసలు వినిపిస్తు న్నాయి. గతంలో పనిచేసిన అధికారులు బదిలీ కావ డంతో కొత్తగా వచ్చిన అధికారుల మధ్యన సమ న్వయం లోపించడం వల్లనే బడంగ్‌పేట మున్సిపల్ కార్యాలయంలో లుకలుకలు మొదలైనట్లు తెలుస్తుంది.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్..

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ఇంత కాలం ఎందుకు పెండింగ్ ఉన్నాయని ఆరా తీస్తున్నట్లు తెలిసింది. పెండింగ్ ఫైల్స్ గల కారణాలు ఏమిటో వివరణ అడు గుతున్నట్లు సమాచారం. నోటీసులు జారిచేసి వివరణ అడిగారని సమాచారం. ఇంత కాలం ఫైల్స్ ఎందుకు పెండింగ్ ఉన్నాయని ఉన్నతాధికారులు గరం గరంగా ఉన్నట్లు తెలిసింది. అదే విషయంలో మున్సిపల్ అధి కారులకు నోటీసులు జారి చేసినట్లు సమాచారం. ఎల్ ఆర్ఎస్ ఫైల్స్ వేల సంఖ్యలో పెండింగ్‌లో ఉండటం పై అధికారులు కారణాలు అడుగుతున్నారు. ప్రశ్నలకు మున్సిపల్ అధికారుల దగ్గర సమాధానం లేదు.

సీపీఐ ఆవిర్భావ ఉత్సవాలు

సైదాబాద్, డిసెంబర్ 27 : సీపీఐ ఆవిర్భావ శతజ యంతి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం సింగ రేణికాలనీలో ఏర్పాటు చేసి సీపీఐ జెండాను సీనియర్ నాయకుడు శంకర్ నాయక్, డివిజన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య, దశరథ్ నాయక్, రాజు నాయక్, అజయ్, ముత్యాలి, రేష్మ, అనూష, ఇబ్రహీం, హరి నాయక్ తదిత రులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

పారిజాత(ఫైల్)

హయత్‌నగర్, డిసెంబర్ 27: భర్తతో గొడవ పడి మహిళ అదృశ్యమైన ఘటన హయత్‌న గర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్ర వారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్‌నగర్ పరిధిలోని నంది హిల్స్ కాలనీలో బద్దుల పారి జాత, భర్త సతీశ్, పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. ఉదయం పారిజాత ఇంట్లో గొడవపడి బయటికి వెళ్లింది. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికినా దొరకలేదు. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

బడంగ్‌పేట ప్రధాన కుడలిలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మేయర్ చిగిరింత పారిజాత

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తేతెలంగాణ): దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతి పై హయత్‌నగర్‌లోని సూర్యానగర్ రోడ్డు-11 కాలనీ వాసులు సంతాపం ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం కాలనీలో సంతాప సూచకంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించి.. కూడలి వద్ద ఏర్పాటు చేసిన మన్మో హన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కాలనీ ప్రతినిధులు గడ్డం రామాంజిరెడ్డి, అల్లి సంతోష్‌రెడ్డి, దేవ రపల్లి ఇంద్రారెడ్డి, మెట్టు రంగారెడ్డి, గింజల సందీప్‌రెడ్డి, మజ్జిగపు నాగిరెడ్డి, రాంరెడ్డి, తేర దేవంత్‌రెడ్డి, చిన్నా రులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట: మన్మోహ న్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని పలువురు నేతలు అన్నారు. మ హే శ్వరం మండల కేంద్రంలో తుక్కుగూడ, జల్‌పల్లి, బడంగ్‌పేట, మీర్‌పేటలో వివిధ పార్టీల నాయకులు మన్మోహన్‌కు నివాళుల ర్పించారు. బడంగ్‌పేటలో మన్మోహన్ సింగ్ చిత్ర పటా నికి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నివాళుల ర్పించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, పన్నాల రాజేందర్ రెడ్డి, సుభాన్ యాదవ్, ఎర్ర జైహింద్, హన్మంత్ రెడ్డి, జంగయ్య, నవారు మల్లారెడ్డి, శ్రీధర్, జగన్, బంగారు అశోక్ పాల్గొన్నారు.

కందుకూరు: మన్మోహన్ సిగ్ మృతి దేశానికి తీరని లోటని మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి అన్నారు. హైదరాబాద్, శ్రీశైలం రహదరిపై ఆయన చిత్ర పటానికి పూల దండలు వేసి నివాళులర్పిం చారు. మాజీ వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాక ర్‌రెడ్డి, కో ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్ భేగ్,మాజీ ఎంపీటీసీ సరి కొండ పాండు, ఢిల్లి శ్రీధర్ ముదిరాజ్, రాణా ప్రతాప్ రెడ్డి,అందుగుల సత్యనారాయణ, అజీజ్,బాబు, ఎగిరి శెట్టి నర్సింహ, గుండ్ర సుధాకర్ రెడ్డి, కత్తుల వెంక టేశ్,సురుసాని రాంరెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్, శేఖర్, యాదగిరి, సురుసాని విట్టల్‌రెడ్డి, కుమార్, పాల్గొన్నారు.

మన్సూరాబాద్: దేశాన్ని ఆర్థికంగా గ్లోబల్ స్థాయికి చేర్చిన ఘనత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌కు దక్కుతుందని రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ చౌరస్తా, నాగోల్ చౌరస్తా, ఆనంద్‌నగర్ చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో లింగోజిగూడెం కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మిద్దెల జితేం దర్‌రెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, వజీర్ ప్రకాశ్‌గౌడ్, పన్యాల జైపాల్‌రెడ్డి, మల్లారపు శాలిని తదితరులు పాల్గొన్నారు.

ఆర్కేపురం: మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి ఆర్కే పురం చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పున్న గణేశ్‌నేత ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివా ళులర్పించారు. నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, బండి మధుసూదన్ రావు, సురేశ్ కుమార్, గట్ల రవీంద్ర, పగిళ్ల భూపాల్‌రెడ్డి, తల్లాటి రమేశ్‌నేత, శివ, దుర్గప్ర సాద్, జెల్ల జగన్నాథం, వెంకటే శ్వర్లు, కృష్ణారెడ్డి, యాదవరెడ్డి, మహేందర్, కళ్యాణ్, లింగస్వామి గౌడ్, పగడాల ఎల్లన్న, చంద్ర మౌళి, జ్ఞానేశ్వర్ ఉన్నారు.

మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాలనీ ప్రతినిధులు

సరూర్‌నగర్ డివిజన్‌లో మాజీ మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి సరూర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివా ళులర్పించారు. నల్లకింధన్ రాజ్‌గౌడ్, బోయిని శంకర్ యాదవ్, చింతకింది రంజిత్, బేర బాలకిషన్, ఇమ్రాన్ అలీ, అరుణ, జంగారెడ్డి, లోడి నర్సింహగౌడ్, కిశోర్ కుమార్, నర్సింగ్, జంగ య్య, లక్ష్మయ్య, భాస్కర్, శైలజ, రాజశేఖర్ ఉన్నారు.

సైదాబాద్: ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథాన నడిపించిన భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మో హన్ సింగ్ మరణం దేశానికి తీరని నష్టమని హైదరా బాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీని వాస్ అన్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ యాకుత్‌పురా నియో జకవర్గం ఇన్‌చార్జి రవిరాజ్, కోట్ల లడ్డూ పటేల్, శివయా దవ్, కుర్మగూడ డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్, పవన్ కల్యాణ్, శంకర్ నాయక్, వెంకటమ్మ, నర్సింగ్‌రావు తద తరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Know All General Public hereby informed that my client **SRI SHEELA CHANDRASEKHAR, S/o. GANESH,** R/o. H.No. 4-10-611 DVK Road, Nalgonda Town and District, Telangana State had entered into Agreement of Sale with **Smt. T. ROOPA, W/o. SRI T. ANAND RAJ GUPTA (D/o. LATE KARUMURI VEERABHADRA RAO & SMT. K. JAYALAKSHMI),** R/o. H.No. 3-435, Bajaj Street, Srikala Hasthi, Chittoor District, Andhra Pradesh State to purchase Eastern Part of Plot No. 07, admeasuring 100 Sq.yds. out of 249 Sq.yds. in Sy.Nos. 233 to 236 in the Gram Panchayat Layout, situated at Bagh Hayathnagar Village, Hayathnagar Mandal, Under GHMC Hayathnagar Circle, Ranga Reddy District. Further my client has also paid substantial amount/s towards advance / part sale consideration to the above named person/s.

If any person/s / institution/s / bank/s and etc., having any right/s, title, claim/s, charge/s and interest etc., whatsoever in and against the above referred property thereof / transactions, he / she / they shall contact the undersigned with documentary proof in support of their claim within 15 days from the date of this publication, if no claims are received from any person/s / party/ies / institution/s and etc., in such case my client shall proceed further to pay the balance sale consideration and also to get execute the Sale Deed/s in his favour or in favour of his nominee/s by treating that there are no claims whatso